## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:129 | volume: 1, Issue:129 | ఆదివారం 07 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల : 3.00

## పబ్లిక్ వైఫై వినియోగంలో అప్రమత్తత అవసరం




**వ్యక్తిగత వివరాల దోపిడీ ప్రమాదంనిబ్యాంకు ఖాతాలకు సైబర్ ముప్పునిప్రజల్లో జాగ్రత్తలపై అవగాహన...**

**హైదరాబాద్, డిసెంబర్ 6 :**పబ్లిక్ వైఫై వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వ్యక్తిగత సమాచారం దొంగిలించే అవకాశాలు కూడా పెరుగుతున్నాయని తెలంగాణ పోలీసులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. తెలియని వైఫై నెట్‌వర్క్‌లను ఉపయోగించడం ద్వారా బ్యాంకు వివరాలు, వ్యక్తిగత డేటా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని అధికారులు చెప్పారు. దుకాణాలు, పార్కులు, ప్రజా ప్రదేశాల్లో ఉచిత వైఫై అందుబాటులో ఉండటంతో చాలామంది ఆలోచించకుండా ఉపయోగించేస్తున్నారని, అలా చేయడం వల్ల కీలక సమాచారాన్ని కోల్పోయే అవకాశం ఉంటుందని పోలీసు శాఖ పేర్కొంది. తెలియని నెట్‌వర్క్‌లను కనెక్ట్ చేయకుండా, అవసరమైతే మాత్రమే సురక్షిత పద్ధతుల్లో ఇంటర్నెట్ వినియోగించాలని సూచించింది. పబ్లిక్ వైఫై ద్వారా మొబైల్ బ్యాంకింగ్, ఇతర ఆర్థిక లావాదేవీలు చేయడం ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. బ్యాంక్ సైట్లలో లాగిన్ అవ్వడం, కార్డు వివరాలు ఇవ్వడం, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వినియోగం వంటి వ్యవహారాలు పూర్తి భద్రతతో ఉన్న నెట్‌వర్క్ పై మాత్రమే చేయాలని విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్ల ముప్పు నుంచి రక్షించుకోవాలంటే ప్రజలు స్వయంగా జాగ్రత్తలు పాటించాలని పోలీసులు తెలిపారు. అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు తప్పకుండా అధికారులకు సమాచారం అందించాలని, ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి
# ప్రపంచ స్థాయి

- భవిష్యత్ దిశలో ముందుకు తెలంగాణ లక్ష్యం...
- ప్రపంచ స్థాయి అలవెన్స్ తో రెండు రోజుల కార్యక్రమం...
- అనేక రంగాల్లో పెట్టుబడులు, సహకారం ప్రోత్సాహం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...




**హైదరాబాద్ :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అనే పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహించడానికి సిద్ధమవుతోంది. డిసెంబర్ ఎనిమిది, తొమ్మిదు తేదీలలో భారత్ ఫ్యూచర్ సిటీ లో జరుగనున్న ఈ సమ్మిట్ లో పరిశ్రమలు, సాంకేతిక రంగాలు, ప్రపంచ స్థాయి సంస్థలు, విద్య రంగ నిపుణులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొనబోతున్నారు. తెలంగాణ భవిష్యత్ ప్రయాణానికి రూపకల్పన చేసే ముఖ్య వేదికగా ఈ సమ్మిట్ ఏర్పాటు అవుతుందని అధికారులు తెలిపారు. శక్తి, పచ్చ రవాణా, సమాచార సాంకేతికం, సెమీ కండక్టర్లు, ఆరోగ్యం, విద్య, పర్యటన, పట్టణాభివృద్ధి, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా వ్యాపారవేత్తలు, గిగ్ వ్యవస్థ, సామాజిక సంక్షేమం, స్టార్ట్ అప్ రంగాలు వంటి అనేక విభాగాలపై చర్చలు జరుగనున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్, యూనిసెఫ్ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. పెద్ద స్థాయి సంస్థలతో పాటు దేశీయ పరిశ్రమల నాయకులు కూడా సమ్మిట్ లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. క్రీడా రంగ ప్రముఖులు కూడా ఈ వేదికపై చర్చలకు హాజరవుతారు. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ అనే అంశంపై పి వి సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుట్ట పాల్గొనే అవకాశం ఉంది. అలాగే సినీ ప్రపంచానికి చెందిన రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా వంటి కళాకారులు వినోద, ప్రభావశక్తి అంశంపై చర్చించబోతున్నారు. ఈ రెండు రంగాల సమన్వయం ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మరియు ఉన్నతాధికారులు ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నారు. ప్రపంచ స్థాయి వేదికలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షణ చేస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది.

## రక్షణ, వాణిజ్యం, ఇంధనంపై
# ఒప్పందాలు కుదిరాయి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 06.:** నిరష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్ పర్యటించారు. 23వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీతో ఆయన సమావేశమై, ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు రక్షణ, వాణిజ్యం, ఇంధనం, సాంకేతికతతో సహా కీలక రంగాల్లో పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. 'రికార్సిప్రొకల్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ లాజిస్టిక్ సపోర్ట్' ఒప్పందం ప్రకారం ఇరు దేశాల సైనిక బలగాలు, నౌకలు, విమానాలు లాజిస్టిక్ మద్దతు కోసం ఒకరినొకరు సౌకర్యాలను వినియోగించుకోవచ్చు.నిూ–400 స్క్వాడ్రన్ల అదనపు డెలివరీలు, ూఖ–57 స్టెల్త్ ఫైటర్ జెట్‌లు, ూ–500 అడ్వాన్స్‌డ్ ఎయిర్ డిఫెన్స్ షీల్డ్ వ్యవస్థల కొనుగోలుపై చర్చలు జరిగాయి. మేక్ ఇన్ ఇండియా చొరవ కింద ఏకే–203 రైఫిళ్లు, బ్రహ్మోస్ క్షిపణులు, రష్యా నుంచి సరఫరా అయ్యే రక్షణ పరికరాల విడిభాగాలు, ఇతర ఉత్పత్తుల ఉమ్మడి తయారీని ప్రోత్సహించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. 2024–25 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 68.7 బిలియన్లకు చేరగా, 2030 నాటికి 100 బిలియన్లకు పెంచాలని నిర్ణయించారు.నిఇంధన భద్రత, పౌర అణు సహకారం భారత్–రష్యా భాగస్వామ్యంలో కీలక స్థానం కలిగి ఉన్నాయి. తక్కువ ధరకే ముడి చమురును నిరంతరాయంగా సరఫరా చేయడానికి పుతిన్ కట్టుబడి ఉంటారని ప్రకటించారు. కుడంకుళం అణు విద్యుత్ కేంద్రానికి సంబంధించి, చిన్న రియాక్టర్ల తయారీపై చర్చలు జరిపారు. ఇరు దేశాల పౌరులు తాత్కాలికంగా పని చేసేందుకు తాత్కాలిక కార్మిక కార్యకలాపాల ఒప్పందంపై కూడా సంతకాలు జరిగాయి. రష్యా పౌరులకు 30 రోజుల ఉచిత ఇ–టూరిస్ట్ వీసా, అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్‌లో చేరే అవకాశాన్ని కూడా భారత్ అందిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు.


## రాష్ట్రాభివృద్ధి దిశగా సమన్వయం



–అధికారిక ఆహ్వాన పత్రం అందజేత కార్యక్రమం...
–జిల్లా నాయకుల సమక్షంలో సమావేశం...

**కరీంనగర్, డిసెంబర్ 6 :**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర సహాయ మంత్రి బండిసంజయ్ కు అందజేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చైతన్యపురి శక్తి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఇద్దరు నేతలు పాల్గొన్నారు. పెద్ద స్థాయి సమ్మిట్ కు కేంద్ర భాగస్వామ్యం అవసరమన్న దృష్టితో ఈ ఆహ్వానం అందజేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ అభివృద్ధి దిశగా జరగబోయే చర్చలు రాష్ట్రానికి అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర సహాయ మంత్రి హాజరు ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను తీసుకొస్తుందని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మెడిపల్లి సత్యం, ప్రాంతీయ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాల స్థాయిలో సమ్మిట్ కి సంబంధించిన అవగాహన, ఏర్పాట్లపై సమావేశాలు జరుగుతున్నట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. పెట్టుబడి అవకాశాలు, సాంకేతిక సహకారం, వ్యాపార అభివృద్ధి వంటి అంశాలు ప్రధాన చర్చలకు వస్తాయని పేర్కొన్నారు. సమ్మిట్ రాష్ట్రాన్ని ప్రపంచ దృష్టిలో నిలబెట్టే వేదికగా మారుతుందని, తెలంగాణ సామర్థ్యాలను ప్రదర్శించే అవకాశంగా ప్రభుత్వం భావిస్తున్నదని నేతలు చెప్పారు. ప్రజా ప్రయోజనాలకు అనుకూలంగా ఈ సమావేశంలో వ్యూహాలు రూపొందించాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్నట్లు సమాచారం.

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర
# ఆధారంగా సినిమా ప్రారంభం



**కార్యక్రమంలో పాల్గొన్న కవిత కళ్వకుంట్లనిఆదివాసీ నాయకత్వానికి గౌరవ సూచకంగా చిత్రంనియువతకు స్ఫూర్తి అవుతుందని ఆకాంక్ష**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** తెలంగాణ ఆదివాసీ నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో కవిత కళ్వకుంట్ల పాల్గొన్నట్లు సమాచారం. ఐదు సార్లు ప్రజా మద్దతు అందుకున్నప్పటికీ సాధారణ జీవన విధానం కొనసాగించిన నర్సయ్య వ్యక్తిత్వం ఈ చిత్రానికి ప్రధాన నేపథ్యమవుతోంది. తెలంగాణ సరిహద్దులు దాటి దేశవ్యాప్తంగా ఈ కథ పెద్ద తెరపైకి రావడం ప్రతి తెలంగాణవాడికి గర్వకారణమని కవిత చెప్పారు. ఆదివాసీ నాయకత్వం, ప్రజా సేవ, సాదాసీదా జీవితం వంటి విలువలను దేశానికి పరిచయం చేయడంలో ఈ సినిమా ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.నిసినిమా విజయవంతం అయితే ప్రజల్లో నాయకత్వం, సామాజిక సేవ, సరళ జీవన విధానం గురించి చైతన్యం పెరుగుతుందని భావిస్తున్నారు. రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు ఈ కథ ప్రేరణనిస్తుందని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ చరిత్ర, ఆదివాసీ సమాజం, ప్రజా నాయకత్వం వంటి అంశాలను సమగ్రంగా చూపించే ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందాలని కవిత మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆమె పాల్గొనడం చిత్రం బృందానికి ఉత్తేజాన్నిచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

## ఇండిగోలో రద్దు విమానాల సంక్షోభం
# క్షమాపణలు, రిఫండ్‌లపై క్లారిటీ




**న్యూఢిల్లీ, డిసెంబర్ 06.:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో లో పైలట్ల కొరత, ప్రణాళికా లోపాల కారణంగా సంక్షోభం ఐదో రోజుకు చేరుకుంది. వందలాది విమానాలు రద్దు కావడంతో ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి హృదయపూర్వకంగా క్షమాపణలు తెలిపిన ఇండిగో రిఫండ్‌ల ప్రక్రియకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించింది. కార్యకలాపాలను తిరిగి సాధారణ స్థితిలోకి తీసుకురావడానికి తమ బృందాలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నాయని తెలిపింది. శనివారం రద్దయిన విమానాల సంఖ్య 850కి తగ్గించగలిగామని, రాబోయే రోజుల్లో మరింత తగ్గిస్తామని ఇండిగో భరోసా ఇచ్చింది.

## గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్టు



**-అల్వాల్ పోలీసులు ముగ్గురు అరెస్టు...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 6 మన వార్త :** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఘటన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో వెలుగు చూసింది.సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో నమ్మకమైన సమాచారంతో రంగంలోకి దిగిన ఎస్సై గీత సిబ్బందితో కలిసి ఐస్ ఫ్యాక్టరీ ప్రాంతంలో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అడ్డుకుని వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా, ఒక నల్ల బ్యాగులో 8.50 కిలోల గంజాయి బయటపడింది. విచారణలో నిందితులు ఒడిశా రాష్ట్రంలోని కలిమెలా ప్రాంతం నుంచి గంజాయిని తీసుకొచ్చి అల్వాల్ ప్రాంతంలో సరఫరా చేయాలని యత్నించినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. కళ్యాల మధు 32 ఫతేనగర్ నివాసి,ఎస్లీ సుదేష్ 36 పార్దిబస్తీ,ఫతేనగర్, బాలానగర్,కళ్యాణ రాజు 53 వికలాన్ కాలనీ, కీసర ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణను వేగవంతం చేసినట్లు అల్వాల్ పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు. పట్టుబడిన నిందితులను న్యాయస్థానానికి హాజరుపరిచారు. గంజాయి రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం – తాడెం సత్యలక్ష్మి గణేష్

**-ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి తాడెం సత్యలక్ష్మి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థిగా తాడెం సత్యలక్ష్మి, గణేష్ పోటీలో ఉన్నారు. శనివారం నాడు




పాములపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తాడెం సత్యలక్ష్మి, గణేష్, మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

## పలు గ్రామాల్లో కుల సంఘాలకు దావత్ లు..!

**-యూత్ ని ఆకట్టుకునేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలు...**

**-దీర్ఘకాలిక శత్రువులను కలుపుకుంటున్న స్థానిక ఎన్నికలు...**

**బెజ్జంకి, డిసెంబర్ 6(మన వార్త ప్రతినిధి)** గ్రామపంచాయతీ ఎన్నికలు తేదీ సమీపిస్తున్న వేల




ఎన్నికల్లో నిలబడుతున్న సర్పంచ్ వార్డ్ సభ్యుల అభ్యర్థుల్లో టెన్షన్ పెరిగిపోతుంది. ఎలాగైనా గెలిచి తీరాలని పట్టుదలతో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కోటర్ రన్ ప్రసన్న చేసుకోవడం కోసం వారి ఇండ్ల వద్దకే కాకుండా గ్రామాలలో వివిధ కులవృత్తులు చేసుకునే వారి వద్దకు సర్పంచ్ అభ్యర్థులు నేరుగా వెళ్లి ఓట్ల కోసం ప్రాధేయపడుతున్నారు. కుల సంఘాలకు గుట్టుచప్పుడు కాకుండా దావత్ లు చేసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతుంది. మరోవైపు బరిలో ఉన్న అభ్యర్థులను సైతం ప్రచారం చేయకుండా తమకు మద్దతు తెలుపాలని, అందుకోసం ఏమి కావాలో అడగండనికి మధ్యవర్థుల ద్వారా బుజ్జగింపు ప్రయత్నాలు చేస్తున్నారని వినికిడి. ఎన్నికల పుణ్యమా అని దూరమైన బంధాలు ఒకటవుతున్నాయి....పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకంగా మారుతుంది. దింతో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎత్తుకు పై వేస్తున్నారు. మండలంలో గ్రామాల్లో గేట్ల పంచాయతీ, కుటుంబ కలహాలతో సుదీర్ఘకాలంగా విడిపోయిన అన్నదమ్ములు, బంధుమిత్రులతో మళ్ళీ పారిచయాలు మళ్ళీ కొత్త కొత్తగా అవుతున్నాయని వినికిడి. ఇప్పటివరకు శత్రువులుగా ఉన్నవారు మద్దతు అడగడంతో పాత జ్ఞాపకాలు పక్కన పెట్టి బంధుత్వాలతో కలుపుకుంటున్నారు. ఒకరికి కోసం మరొకరు ప్రచారం లోకి దిగుతున్నారు. సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం కోసం పట్నం నుండి పల్లెలకు... పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి గెలుపు మద్దతు తెలిపిన పార్టీలకే కాకుండా బంధువులకు కూడా స్థానిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయని గుసగుసలు వినబడుతున్నారు. ఎన్నడూ లేని ప్రేమానురాగాలు అన్న, తమ్ముడు, బాబాయ్, మనకి దగ్గర ఉండి పోటీలో ఉండి ఓడిపోతే గ్రామంలో పరువు పోతుందనే ఆలోచనతో ఉన్నట్టు సమాచారం. తమ అనుచరులను గెలిపించుకునేందుకు హైదరాబాద్ ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండేవారు పల్లెబాటపడుతున్నారు.ఎంత ఖర్చయినా పర్వాలేదు సర్పంచ్ గా గెలిచి తీరాలని ఆశవాహులు ఎదురుచూస్తున్నారు. ఏవరికి మద్దతుఇయ్యాలో తెలియని పరిస్థితిలో ఓటర్లు ఓ వైపు స్థానిక ఎన్నికల్లో సర్పంచ్,వార్డు సభ్యులుగా నిలుచున్న అభ్యర్థులు ఓ వైపు నుండి చూస్తే చుట్టాలు,ఓ వైపు మిత్రులు, ఇంకో నుండి చూస్తే కుల బాంధవులు, ఎవరికి మద్దతూ ఇయ్యాలో తెలియని అయోమయంలో ఉన్నారని ఓటర్ల నుంచి గుసగుసలు వినబడుతున్నాయి.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, డిసెంబర్ 6 (మన వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ విగ్రహానికి జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు నివాళులు అర్పించారు. డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ తన పిల్లల భవిష్యత్తును కూడా లెక్క చేయకుండా, పీడిత ప్రజల హక్కుల సాధనకు జీవితాన్ని త్యాగం చేశాడని కొనియాడారు. ఆ మహనీయుడి కృషి ఫలితంగానే అట్టడుగు ప్రజలు మానవ విలువలను పొందుతున్నారని అన్నారు. అందులో భాగంగానే తాను ప్రభుత్వ అధికారిగా, ఎమ్మెల్యేగా హోదాలు పొంది విలాసవంతమైన జీవితాన్ని జీవించ గలుగుతున్నానని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నామా రవికిరణ్, బండి మోహన్, మొహియుద్దీన్, లక్ష్మీకాంత్, తంజిం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ORR పై డ్రామాటిక్ చేజ్ : 4.05 కోట్ల హవాలా డబ్బుతో ఇద్దరు పట్టుబడ్డారు




**సికింద్రాబాద్, డిసెంబర్ 6 మన వార్త :** బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో గతేడాది నమోదైన చీటింగ్ కేసు విచారణలో కీలక పురోగతి సాధించిన నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాతో మాట్లాడారు.గతంలో బాధితుడికి 50 లక్షలు ఇస్తే మొత్తం 60 లక్షలు ఆర్ టిజిఎస్ చేస్తాం అంటూ నమ్మించి 50 లక్షలు తీసుకుని తిరిగి చెల్లించకుండా నిందితులు మోసం చేసినట్టు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు డీసీపీ తెలిపారు.నిందితులు హైదరాబాద్‌కు వస్తున్నట్టు సమాచారం అందిన వెంటనే పోలీసుల బృందం శామీర్‌పేట్ ఓఆర్ఆర్ వద్ద నుంచి వారి కారును వెంబడించిందని, మహబూబ్‌నగర్ జిల్లా అడక్కల్ వరకు చేజ్ చేసి అడక్కల్ పోలీసులు సహాయంతో వారిని అక్కడే అదుపులోకి తీసుకున్నట్టు వివరించారు.పరిశీలనలో వారి కారులో భారీగా నగదు కనిపించిందని, అది హవాలా డబ్బు అని నిర్ధారించినట్టు చెప్పారు. మొత్తం 4.05 కోట్లు అక్రమంగా తరలిస్తున్నారని వెల్లడించారు.ఈ నగదును గుజరాత్ నుంచి హైదరాబాద్ మీదుగా బెంగళూరుకు రవాణా చేస్తున్నట్టు ప్రాథమిక దర్యాప్తులో బయటపడిందని తెలిపారు.ఈ కేసులో ప్రకాశ్ ప్రజాపతి 30, ప్రజ్ఞేష్ కీర్తిభాయ్ ప్రజాపతి 28 అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు డీసీపీ రష్మీ పెరుమాళ్ ప్రకటించారు.పోలీసులు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు తెలిపారు.

## సమానత్వ సందేశం శాశ్వతం-అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిసెంబర్ 6 మన వార్త :** భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.ఎమ్మెల్యే మొదట క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. అనంతరం వెంకటాపురం డివిజన్‌లోని భూదేవి నగర్ అంబేద్కర్ సర్కిల్, అల్వాల్ డివిజన్‌లోని వెంకట్రావుపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద పుష్పాంజలి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం మార్గం ప్రతి భారతీయుడికి శాశ్వత స్ఫూర్తి.ఆయన సిద్ధాంతాలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శ్రీనివాసులు, పవన్ శరణగిరి, రేవంత్ రెడ్డి, మోసిన్, సురేష్, విజయ్ రాజేందర్, జనార్ధన్, ముత్యాలు, సోమయ్య, ప్రభాకర్, అరవింద్, అరుణ్,జావీద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు రాజు, రమేష్ సెంధిల్, ప్రేమ్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 6 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాలకు అంబేద్కర్ సంఘ సభ్యులతో పాటు బిజెపి మండల అధ్యక్షులు రాజు ఎన్నారై చంద్రశేఖర్లు పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా మెలగాలని ఎన్నికల సమయంలోనే అంబేద్కర్ వర్ధంతి రావడం సంతోషకరమని వారన్నారు, అంబేద్కర్ ప్రసాదించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎవరు ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన వెనుకకు పోకూడదని వారు తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని అన్నారు.

## మల్గి లో అంబేద్కర్ వర్ధంతి



**జహీరాబాద్, డిసెంబర్ 6 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం మల్గి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ అభిమానులు, బుద్ధిస్ట్ సొసైటీ సభ్యులు తమ జీవితాలలో వెలుగులు నింపిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం అనంతరం స్థానికులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ సభ్యులు జి విఠల్, భీమ్ రావు, మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటింగ్ లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానం

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ -06**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో



మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానమని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ తో కలిసి హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందు, పోలింగ్ ముగిసిన తర్వాత నిశితంగా పరిశీలించి, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.హోపోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తేహో సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీపీఓ షరీఫుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎల్డీఎం మల్లికార్జున రావు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం...

**-పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి....**

**రామాయంపేట డిసెంబర్ 6** ( మనవార్తప్రతినిధి) మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ




ద్వితీయ వార్షికోత్సవం శనివారం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అభయానికి మారుపేరుగా నిలిచే ఆంజనేయస్వామి ఆరాధ్య దైవం అన్నారు. అభయాంజనేయ స్వామి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే.చంద్రం, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె.జితేందర్ గౌడ్, నాయకులు రాజు యాదవ్, దాసు, సుభాష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు

**-పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 06**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఒక ప్రకటనలో తెలిపారు ఎన్నికల విధులలో పాల్గొనే వారు నియామక పత్రం, ఫామ్- 14, ఎపిక్ కార్డు తీసుకుని తమ స్వంత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీకి సమర్పించాలని పేర్కొన్నారు. ఆయా రిటర్నింగ్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్ వెంటనే జారీ చేస్తారని తెలిపారు. వెంటనే అక్కడే ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు హక్కు ను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి....

**- ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత....**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 06**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరూ ఈ నెల 21న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు బి.పుష్పలత అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీసు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా ఎస్పీ డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల ఇన్చార్జి కార్యదర్శి లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, డీఎస్పీ నాగేంద్రచారి, మేజిస్ట్రేట్లు ప్రవీణ్,సృజన,జ్యోతిర్మయి మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాములపర్తి విద్యానగర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి , ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా మెలగాలని ఎన్నికల సమయంలోనే అంబేద్కర్ వర్ధంతి రావడం సంతోషకరమని వారన్నారు, అంబేద్కర్ ప్రసాదించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎవరు ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన వెనుకకు పోకూడదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని అన్నారు, మల్లేష్, యాదగిరి, నాగరాజు, క్రాంతి కుమార్, కనకయ్య గౌడ్, నాగరాజు గౌడ్, కొండల్,అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శం అని తెలియజేశారు.


## పాములపర్తి విద్యానగర్ కాలనీలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాములపర్తి విద్యానగర్ కాలనీలో లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ పాండుగౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా మెలగాలని ఎన్నికల సమయంలోనే అంబేద్కర్ వర్ధంతి రావడం సంతోషకరమని వారన్నారు, అంబేద్కర్ ప్రసాదించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎవరు ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన వెనుకకు పోకూడదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని అన్నారు.దుబ్బషి బాలకిషన్, అరుణ్, అనిల్, అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శం అని తెలియజేశారు.

## ఏఐ రోబోటిక్స్ ఎక్స్పో 2025 ప్రారంభించిన: సిఐ రమేష్

**మధిర డిసెంబర్6( మన వార్త):**మధిర సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ లో ఏఐ రోబోటిక్స్ ఎక్స్పో 2025 ను ఘనంగా ప్రారంభించిన మధిర సీఐ రమేష్.నిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిఐ రమేష్ ముందుగా రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఎక్స్ ఫోన్ ను ప్రారంభించారు. తర్వాత ఏఐ రోబోటిక్స్ జీవితాన్ని సురక్షితంగా వేగంగా సౌకర్యవంతంగా మరియు మెరుగైన నాణ్యతతో మార్చుతున్న శక్తివంతమైన టెక్నాలజీ అని కొని ఆడారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ థామస్ మాట్లాడుతూ ఏఐ రోబోటిక్స్ ఆరోగ్య విద్యారంగంలో పారిశ్రామిక రంగంలో చాలామార్పులు తీసుకొస్తున్నాయని చెప్పడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్ బేబీ మాట్లాడుతూ ఏ రోబోటిక్స్ లో ఉద్యోగ అవకాశాలు భవిష్యత్తులో రోబోటిక్స్ వల్ల వచ్చే మార్పులు గురించి చెప్పారు. తరువాత విద్యార్థులచే తయారు చేయబడిన రోబో ద్వారా ముఖ్య అతిథులకు పుష్ప గుచ్చాన్ని అందజేయడం జరిగింది. తర్వాత డ్రోన్ల సహాయంతో పుష్పాలను చల్లటం జరిగింది.ని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు




## వెంకటాపురం డివిజన్‌లో అభివృద్ధికి వేగం.కానాజిగూడలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిసెంబర్ 6 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని వెంకటాపురం డివిజన్ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కానాజిగూడ ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.నికానాజిగూడలోని తెలంగాణ పిండి వంటలు సమీపంలో మానస సరోవర్, గ్రాండ్ విస్టా వద్ద రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు, అలాగే కానాజీగూడ ప్రకాష్‌రావు నగర్ కాలనీలో రూ. 11 లక్షల వ్యయంతో ప్రారంభించిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్, కాలనీ వాసులు మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కానాజిగూడ మానస సరోవర్, ప్రకాష్ రావు నగర్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.డ్రైనేజీ సమస్యలపై అధికారులు సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలి. పద్మారావు నగర్‌లో డ్రైనేజి, త్రాగునీరు, పైపులైన్ పనులను జిహెచ్ఎంసి, జలమండలి, విద్యుత్ శాఖలు తక్షణమే ప్రారంభించాలి అని సూచించారు.కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం డీఈ ప్రశాంతి, ఏఈ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు, జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శోభన్ బాబు, శ్రీనివాసులు, పవన్ శరణగిరి, రేవంత్ రెడ్డి, మోసిన్, సురేష్, విజయ్ రాజేందర్, జనార్ధన్, ముత్యాలు, సోమయ్య, ప్రభాకర్, అరవింద్, అరుణ్, లోకేష్, జావీద్, మహేష్ తదితరులు హాజరయ్యారు.స్థానిక కాలనీ వాసులు బాలకృష్ణ, మనీష్, కృష్ణప్రసాద్, అసిఫుద్దిన్, సూర్యప్రకాశ్, సురేష్, రాంరెడ్డి, వెంకటేశ్వరరావు, సదానంద్ రెడ్డి, తిరుపతిరావు, దుర్గ ప్రసాద్, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గౌరారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి భాను ప్రసాద్ గౌడ్

**గజ్వేల్ డిసెంబర్ 06 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అభ్యర్థి తాళ్ళ భానుప్రసాద్ గౌడ్నిపోటీలో ఉన్నారు. శనివారం గౌరరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి తాళ్ళ భానుప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తు పై ఓటు వేయాలని,అలాగే మా ప్యానల్ వార్డు సభ్యులకు ఓటు వేసి గెలిపించండి అని,గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. గౌరారం గ్రామ పాత పాలకవర్గం 15 సంవత్సరాలలో నామమాత్రం అభివృద్ధి పనులే చేశారని, ఒక్కసారి అవకాశం ఇస్తే గౌరారం గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని, గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నినర్సారెడ్డి , డీ సీ సి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని అన్నారు. గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని, అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిపాల్, మల్లేష్ గౌడ్, బాబు, ప్రవీణ్, నాగేష్,మహేష్, రాజు, నాగరాజు, బాలక్రిష్ణ, రాము, మధు, నరేష్, సురేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాధికార సాధనె అంబేద్కర్ కు నిజమైన నివాళి

**-తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి....**

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు మైస రాములు....**

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్....**

**గజ్వేల్ డిసెంబర్ 06 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక గజ్వేల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు మైస రాములు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్. డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి. మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి. మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నత వర్గాలకు భూస్వాములకు విద్యావంతులకు మాత్రమే వర్తింపజేసే ఓటు హక్కును సమాజంలో ఉన్న చిట్టచివరి పేదవాడికి సైతం ఉండాలని ఓటు హక్కు సాధించిపెట్టిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఈరోజు రిజర్వేషన్ల ద్వారా రాజకీయ పదవులు అనుభవిస్తున్న దళిత బహుజనులందరూ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి మత గ్రంథాలను చదివి పాటించడం ద్వారా స్వర్గం నరకం వస్తుందో లేదో ఎవరికి తెలియదు కానీ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా ఆచరిస్తే మన తలరాతను మనమే మార్చుకోవడం కాకుండా దేశం యొక్క రోగతిని సాధించడానికి అవకాశం ఏర్పడుతుంది ఈ దిశలో దళిత బహుజన యువకులందరూ రాజ్యాధికార సాధన దిశగా పయనిస్తూ రాజ్యాధికారాన్ని సాధించిన రోజే అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అట్టకూరి రాములు మైసూర్ సామి సంగపురం నర్సింలు మన్నె కృష్ణ కిష్టయ్య నాగరాజు కిష్టపురం యాదయ్య ప్రజా సంఘాలు దళిత సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ప్రపంచ గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**-గజ్వేల్ మాజీ శాసనసభ్యు లు నర్సారెడ్డిని...**

**-సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్ష రెడ్డి...**

**-పిసిసి నాయకులు గంప వేణుగోపాలరావు...**

**గజ్వేల్ డిసెంబర్ 06 మన వార్త ప్రతినిధి** ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాగా, అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ హక్కుతో అండగా నిలిచిన ఆయన భారతజాతి ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచిపోతారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్ష రెడ్డి, పిసిసి నాయకులు గంప వేణుగోపాలరావు స్పష్టం చేశారు. శనివారం గజ్వేల్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడారు. భారత దేశానికి దశాదిశా చూపించిన డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాలు ఆరాధించదగ్గ మేధావి అని నికొనియాడారు. ముఖ్యంగా దేశం ఏర్పడిన తొలినాళ్లలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన సమాజంలోని నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించినట్లు తెలిపారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన ఆయన ప్రపంచ మేధావులలో ఆయన ఒకరిని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు గౌరవం ఇవ్వాల్సిందేనని, అయితే కొన్ని పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నట్లు విమర్శించారు. అయితే మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా, సామాజిక సంఘసంస్కర్తగా, ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా దళితులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసినట్లు చెప్పారు. కాగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సమాజంలో అట్టడుగున నిలిచిన దళిత బహుజనుల సంక్షేమానికి పెద్దపీట వేసి అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.



# వాగునూతి గ్రామ అభివృద్ధే లక్ష్యం

**– ఏలేటి మంజుల శ్రీనాథ్ రెడ్డి...**

**–ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి ఏలేటి మంజుల శ్రీనాథ్ రెడ్డి...**



**సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి)**సిద్ధిపేట జిల్లా ములుగు మండలం వాగునూతి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఏలేటి మంజుల శ్రీనాథ్ రెడ్డి పోటీలో ఉన్నారు. శనివారం వాగునూతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఏలేటి మంజుల శ్రీనాథ్ రెడ్డినిమాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్ధంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని, అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే క్షీరసాగర్ నుండి వాగునూతి వరకు సిసి రోడ్డు వెయిస్తానని, గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చూస్తానని, పెండింగ్ లో ఉన్న పనులను అన్నింటిని పూర్తి చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు అందరూ పార్టీలకు అతీతంగా, ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ చీర్ల పెంటయ్య, సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్, సత్యం యాదవ్, కృష్ణారెడ్డి, నీరుగంటి వెంకటేష్ యాదవ్, మామిండ్ల విష్ణు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అంజుబాక గ్రామంలో హెచ్ఐవీ, సిఫిలిస్ పరీక్షా శిబిరం –అవగాహన కార్యక్రమం

**–ఆరోగ్యం మరియు పౌష్టికాహారం పై శ్రద్ధ వహించాలి ఎఫర్ట్ మరియు సెక్యూర్ సంస్థలు...**

**భద్రాద్రి కొత్తగూడెం, దుమ్ముగూడెం, డిసెంబర్ 06. (మన వార్త ప్రతినిధి).**దుమ్ముగూడెం మండలం అంజుబాక గ్రామంలో హెచ్ఐవీ మరియు సిఫిలిస్ పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు ఆరోగ్య మరియు పౌష్టికాహారం ప్రాధాన్యంపై గ్రామస్తులకు వివరించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి సూచనలు ఇచ్చారు. ఎఫర్ట్ సంస్థ సిబ్బంది కల్లూరి గోపి మాట్లాడుతూ, “దుమ్ముగూడెం మండలంలోని 44 హ్యాబిటేషన్లలో ఎఫర్ట్ సంస్థ ఆరోగ్యం, పౌష్టికాహారం రంగాల్లో పనిచేస్తుంది. గర్భిణుల డెలివరీలు ఆసుపత్రుల్లోనే జరిగేలా చూడటానికి అంగన్వాడీ, హెల్త్ డిపార్ట్మెంట్‌లతో కలిసి పని చేస్తుంది. అలాగే ఐదేళ్లలోపు పిల్లలకు సమతుల పౌష్టికాహారం అందేలా కమ్యూనిటీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం” అని తెలిపారు. ఈ సందర్భంగా సెక్యూర్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ హరికృష్ణ హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి మార్గాలు, నిరోధక చర్యలపై అవగాహన కల్పించారు. సెక్యూర్ సంస్థ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సదుపాయాల వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, సెక్యూర్ ప్రాజెక్ట్ మేనేజర్ హరికృష్ణ, జీఎన్ఎమ్ పద్మ, ఏఎన్ఎంలు కరుణ, వీరభద్రమ్మ, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది కల్లూరి గోపి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీలు మరియు కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.




## లెదర్ పార్క్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవ చూపాలి

**–మేకల రాజా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు...**



**మధిర డిసెంబర్6( మన వార్త):**మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో నిరుద్యోగ దళిత వర్గాలకు ఉపాధి కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఇరవై మూడేళ్ల కిందట అప్పటి ప్రభుత్వం మధిర మండలం మడుపల్లిలో ప్రతిపాదించిన లెదర్‌పార్క్ నేతల హామీలకే పరిమితమైంది తప్ప లెదర్ పార్కు నిర్మాణం జరగలేదని నిదళితుల్ని ఇంకా ఎన్నాళ్లు మోసం చేస్తారని ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిలెదర్ పార్క్ నిర్మాణం కోసం ,2002లో లెదర్ పార్క్ కు మడుపల్లిలో సర్వేనెంబర్ 701లో 26ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని సర్వే అనంతరం 2003లో ప్రభుత్వం లీడ్‌క్యాప్ వారికి ఆ స్థలాన్ని అప్పగిస్తూ అప్పటి కలెక్టర్ అరవింద్‌కుమార్ జీవో జారీ చేశారని తెలిపారు.నిఈ పార్కు నిర్మాణం జరిగితే జిల్లా వ్యాప్తంగా చర్మకారులకు ఎంతో ప్రయోజనం కలిగి ఉండేదన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ పార్కు నిర్మాణంపై శ్రద్ధ చూపట్లేదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పిడిన తరువాత అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ కూడా అమలు చేయలేదు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దళితులకు ప్రయోజనం చేకూర్చే ఈ లెదర్‌పార్క్ గురించి ఆలోచన చేయాలన్నారు.ఎన్నో ఏళ్లుగా అధికారులు,ప్రజాప్రతినిధుల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా చెప్పుల పరిశ్రమ మాత్రం ఏర్పాటు కాలేదని కనీసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనైనా లెదర్ పార్కు నిర్మాణం చేపట్టాలన్నారు.133 మందితో ఏర్పాటైన సొసైటీ సభ్యుల్లో ఇప్పటికే కొంతమంది మరణించారని వెంటనే లెదర్ పార్క్ నిర్మాణం చేయపట్టాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే 26 ఎకరాల భూమిలో కొంత భూమి ఆక్రమణలపాలైనట్లు తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలకు గురవుతున్న లెదర్ పార్కు స్థలాన్ని సర్వే చేసి కాపాడాలని అలాగే లెదర్ పార్క్ నిర్మించి ఈ ప్రాంత చర్మకారులకు ఉపాధి కల్పించాలని మేకల రాజ కోరారు.

## భీమన్న ఫార్మసీనీ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**–యువత ఉద్యోగాల తో పాటు స్వయం ఉపాధి వైపు మొగ్గ చూపాలి ని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**వేములవాడ డిసెంబర్ 06 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్టాండ్ లో నూతనంగా ఏర్పటుచేసిన భీమన్న మెడికల్ ఫార్మసీ నీ శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల తో పాటు స్వయం ఉపాధి వైపు మొగ్గ చూపాలని కోరారు.. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ నేతలు పుల్కం రాజు సాగరం వెంకట స్వామి చిలుక రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు భీమన్న ఫార్మసీ యాజమాన్యం శ్రీనివాస్ అరుణ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురికి జరిమానా




**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి , ముందు హాజరుపరచగా విచారణ చేసి ముగ్గురికి ₹30,500/– రూపాయల జరిమాన విధించారు,నినిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వారికి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలి




**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 06 (మన వార్త ప్రతినిధి):**ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి సేవలను పొందడం ప్రతి పౌరుడి హక్కు అని, ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక శాఖ డి ఎస్ పి జి మధు, ఇన్స్పెక్టర్ లు ఎం స్వామి, ఎన్ కిరణ్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 3వ తేది నుంచి 9వ తేదీ వరకు జిల్లాలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను పొందడం ప్రతి పౌరుదు హక్కు అని, దేశ పౌరులకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే 1064 నంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొనగంటి ముత్తమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలి: వంగ రవి యాదవ్

**– వెంకటాపూర్ రామప్ప డిసెంబర్6( మన వార్త ప్రతినిధి )** వెంకటాపూర్ మండల బావుసింగ్ పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ విచ్చేసి బావుసింగ్ పల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పొనగంటి ముత్తమ్మ ని ప్రకటించడం జరిగింది.నిని ఈ సందర్భముగా వంగ రవి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యండి అభివృద్ధికి పట్టం కట్టండి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దొరల అహంకారపూరిత ధోరణికి చెక్ పెట్టి సచివాలయం ముందు ఉన్న కంచెలు బద్దలు కొట్టి ప్రజలను సచివాలయం లోపలికి ప్రజలను తీసుకెళ్లిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ప్రతి మహిళను కోటేశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ రూ.10లక్షలకు పెంపు, రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నాలకు రూ.500 బోనస్, పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ , ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, వరుస నోటిఫికేషన్ లతో ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క పనితీరు బావుసింగ్ పల్లె గ్రామస్తులకు గడప, గడపకు ప్రచారం చేసి, గ్రామస్తులకు తెలియజేసి, మరి ముఖ్యంగా సీతక్క కృషి వలన గత రెండు సంవత్సరాల్లో జరిగిన ములుగు అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా ప్రభుత్వం నెలకొల్పిన తర్వాత చేసిన పలు రకాల అభివృద్ధి పనులు మరియు పథకాలతో వెంకటాపూర్ మండలాన్ని అభివృద్ధి పథాన నడిపింది అని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ బావుసింగ్ పల్లె గ్రామ పంచాయతీ అభ్యర్థి పొనగంటి ముత్తమ్మ ని గెలిపించేల కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.నిని ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



# దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా బి.ఆర్. అంబేద్కర్

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 06 (మన వార్త ప్రతినిధి):**భారతదేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా, బిఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సహకార అధికారి హనుమంత రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారత దేశానికి రాజ్యాంగం అందించారని, మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు. సంఘసంస్కర్తగా అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని, న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా ఎన్నో పదవులలో దేశానికి సేవలు అందించారని తెలిపారు. దేశానికి విశేష సేవలు అందించినందుకు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న తో గౌరవించుకోవడం జరిగిందని, దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ వార్ధంతి సందర్భంగా నివాళులు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 6 మన వార్త:** ఆల్వాల్ లోని మచ్చ బొల్లారం 133 డివిజన్‌లో కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ నగర్ కాలనీలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.దేశ నిర్మాణంలో, సమాన హక్కుల కల్పనలో అంబేద్కర్ అపార పాత్రను స్మరించుకున్నారు.తరువాత బాలాజీ ఎన్‌క్లేవ్ రోడ్ నం. 1, 2, 3ల్లో మోట్కులకుంట చెరువు సమీపంలో రూ. 35.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులు పూర్తయ్యాక కాలనీ ప్రజలకు రవాణా సౌకర్యం,రహదారి అనుసంధానం మరింత మెరుగుపడనున్నట్లు తెలిపారు.కాలనీలో గతంలో అభివృద్ధి చేసిన పార్కును కూడా సందర్శించిన కార్పొరేటర్ పార్కులో లైటింగ్ ఏర్పాటు చేయాలని నివాసితులు చేసిన అభ్యర్థనపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి, త్వరలోనే లైట్లు ఏర్పాటు చేసేలా భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు డా. సత్యనారాయణ, రాజి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఝాన్సీ, మమత, అనూ, రాజిత తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు కార్పొరేటర్ గారిని హర్షంగా ఆహ్వానించారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లడ్డూ రెడ్డి, డి. స్వామి, సంపత్ యాదవ్, నవీన్, సురేందర్, కృష్ణ, వెంకటేశ్, దేవా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సర్పంచ్ పోరు

**-గ్రామాల్లో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి...**
**-ఎన్నికల వేడి రోజు రోజుకు పెరుగుతోంది..**
**-అభ్యర్థుల్లో టెన్షన్,ఓటర్లలో అయోమయం...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 06 ( మన వార్త ప్రతినిధి ):**ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్ పోటీల వేడి టాప్‌కి చేరింది.నీనా నువ్వా పేర్లతో పోటీ చేసే అభ్యర్థులు గ్రామాల్లో రథోత్సవం లాంటి ప్రచారం నిర్వహిస్తూ,ప్రజల్ని ఆకట్టుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.ప్రతి గ్రామంలో గ్రామాభివృద్ధి పనులు నేనంటే నేను చేపిస్తానంటూ,ఓటర్లను ఆకర్షించడానికి చుక్కముక్కగా ప్రయత్నాలు చేస్తున్నారు.ఎన్నికల ముందు ఓట్ల గురించి అభ్యర్థులు ప్రజల మద్దతు కోసం ప్రతీ చిన్న పనిని,ప్రతీ చిన్న ప్రయత్నాన్ని ఉపయోగిస్తున్నారు.గ్రామాలలో ముఖ్యంగా అత్యంత ప్రభావం చూపే కట్టప్పలు ఏ వైపు మద్దతు చూపుతారో నిర్ణయాత్మకంగా మారిపోతుండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ ఎక్కువవుతుంది,ప్రతి చిన్న చర్చ,ప్రతి చిన్న అభిప్రాయం వారికి తెలియకుండా చర్చలు జరిగిన ప్రజలకు ఏం చెప్తారో ఏం చేస్తారో అని అభ్యర్థులలో ఒక భయం వణికింపజేస్తోంది.ఒకవైపు అభ్యర్థులు నేనంటే నేను అభివృద్ధి చేస్తా అంటూ ప్రచారం వేగాన్ని పెంచుతున్నాయి,మరోవైపు ఓటర్లు ఎవరికి మద్దతు ఇవ్వాలో తెలియని అయోమయంలో మునిగిపోతున్నారు.ఈ వాతావరణంలో గ్రామాల్లో గుసగుసలు,ఊహాగానాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి.




# చేబర్తి గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

**-గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిసా...**
**-నాయకుడిలా కాదు గ్రామ సేవకుడిగా పనిచేస్తా...**
**-సర్పంచ్ అభ్యర్థి లింగని మల్లేష్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా లింగని మల్లేష్ పోటీలో ఉన్నారు. శనివారం నాడు చేబర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ లేడీస్ పర్సు గుర్తు పై ఓటు వేయాలని,గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఎల్లపుడు గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం,సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని,అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను అన్నింటిని పూర్తి చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.గ్రామస్తులు అందరూ పార్టీలకు అతీతంగా,ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని యువతకు ఒక్క అవకాశం ఇచ్చి తనని గెలిపించాలని కోరారు.



# ఇంటింటి ప్రచారం చేస్తున్న వార్డ్ మెంబర్ అభ్యర్థి

**-వార్డ్ మెంబర్ అభ్యర్థిపాములపర్తి 11వ వార్డు అభ్యర్థి బరిలో ఊళ్లే లావణ్య...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామ 11 వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఊళ్లే లావణ్య, మాట్లాడుతూ ముందుగా పాములపర్తి గ్రామస్తులకు నమస్కారం తెలియజేస్తూ 11వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించాలని నాకు కేటాయించిన గౌను గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుకుంటూ అలాగే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీగిరిపల్లి మౌనిక,నాగరాజు కు గ్రామస్తులు అందరూ ఓటు వేసి అఖండ విజయం అందించాలని కోరుకుంటూ గ్రామ అభివృద్ధి మా ధ్యేయం అని అన్నారు.




# ఫారెస్ట్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

**మందమర్రి, డిసెంబర్ 06 (మన వార్త ప్రతినిధి):**సింగరేణి వ్యాప్తంగా అటవీ పనులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఫారెస్ట్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధినేని సదానందం డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా సివిల్ డిపార్ట్మెంట్ మాదిరిగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు కూడా కాంట్రాక్టర్ కు క్లాస్ వైజ్ రిజిస్ట్రేషన్ యాజమాన్యం ఏర్పాటు చెయ్యాలని, నర్సరీ టెండర్లు పాత పద్ధతిలో నిర్వహించాలని, ఓబి ప్లాంటేషన్ లో సర్వైవల్ విధానాన్ని తీసివేయాలని, ట్రెంచ్ లేని బ్లాక్ ప్లాంటేషన్స్ కు కూడ సర్వైవల్ విధానాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఎస్ఆర్ రేట్ లను మార్కెట్ రేట్లకు అనుగుణంగా సవరించాలని, యాజమాన్యం తక్షణమే ఫారెస్ట్ కాంట్రాక్టర్ సంఘంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు అన్నం రమేష్, చీఫ్ ఆర్గనైజర్ సెక్రటరీ షేక్ జాన్ ఖాన్, సెక్రటరీలు ఎం సుధాకర్, ఎం శ్రీనివాస్, వినిరమేష్ రావు లు పాల్గొన్నారు.



# రగ్బీ ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గాయత్రి....

**చేగుంట డిసెంబర్ 6 ( మన వార్త ప్రతినిధి )** చేగుంట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి గాయత్రి మహబబ్ నగర్ డోర్నకల్ లో నవంబర్ 29, 30, డిసెంబర్ 1 తేదీలలో జరిగిన రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా మూడవ స్థానాన్ని సాధించిందని, గాయత్రి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పిడి శారద తెలిపారు, రబ్బి ఆటలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నరేష్, దివ్య, జాతీయ స్థాయికి ఎన్నికైన గాయత్రీని మండల విద్యాధికారి నీరజ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్,సురేందర్, రమ, భవాని,రేఖ, శ్రీవాణి, ఉమా దేవి, సత్యనారాయణ తదితరులు వారిని అభినందించారు.



# బేడ బుడగ జంగాల అధ్యక్షుడు కళ్యాణం వెంకటయ్యఆధ్వర్యంలోడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘనమైన నివాళులు




**కల్వకుర్తి డిసెంబర్ 6 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర బేడ బుడగ జంగాల అధ్యక్షులు కళ్యాణ వెంకటయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త,భారతరత్ననిడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన బేడ బుడగ జంగాల అధ్యక్షుడు కళ్యాణ వేంకటయ్య. ఉపాధ్యక్షుడు గణేష్. ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిదుగా మాజీ కౌన్సిలర్ అడ్వాన్స్ కమిటీ మెంబర్ చిత్తారి శీను. కొండపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి.కృషి చేసిన మహనీయులు,నిభారత రాజ్యాంగ రూపకర్త,నిసమానత్వం మరియు సోదరభావంపైఆధారపడిన బలమైన భారతదేశానికి పునాది వేస్తూబాబాసాహెబ్ జాతీయ జీవితంలోని ప్రతి అంశంపై చెరగని ముద్ర వేశారనీ,సముద్రం అంత విశాలమైన ఆయన వ్యక్తిత్వం,నిహిమాలయాలంత ఎతైనా ఆయన కృషిప్రతి పౌరుడికి ఆదర్శం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల ముఖ్య సలహాదారుడు కొండపల్లి వెంకటయ్య. మాజీ కౌన్సిలర్ పద్మ చిన్న. మాల మహానాడు అధ్యక్షులు పంబాల సుధాకర్. శేఖర్. ప్రధాన కార్యదర్శి కడ మంచి జంబులు. సిత్తారి సత్యం. బేడ బుడగ జంగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రరీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించిన లైబ్రేరియన్ రాజు ,పాఠకులు




**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా దుబ్బాక ఈ సందర్భంగా లైబ్రేరియన్ రాజు, మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశయాలను యువత కొనసాగించాలని కోరారు అదేవిధంగా భవిష్యత్తులో మహానుభావుల ఆశయాల అనుగుణంగా ముందుకు నడవాలని యువత చెడు వైపు కాకుండా మంచివైపు ప్రయాణం చేయాలని అన్నారు అదేవిధంగా పాఠకులు లైబ్రరీ సేవలను వినియోగించుకొని దుబ్బాక ప్రాంతానికి దుబ్బాక లైబ్రరీకి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు, భవిష్యత్తులో రానున్న ఉద్యోగ అవకాశాలలో లైబ్రరీ నుండి విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కొనియాడారు.. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కీసర స్వామి, లైబ్రరీ పాఠకులు భాష ,నవీన్ దిలీప్, రాకేష్ ,భాగ్యశ్రీ,దివ్య స్వాతి ,హేమ,తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కమిషనరేట్ లో 63వ హోం గార్డుల రైజింగ్ డే నిర్వహణ

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి)**ప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అనేక కీలక రంగాల్లో హోం గార్డులు పోలీస్ శాఖకు మద్దతుగా నిలుస్తూ, అంకిత భావం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవలతో సమాజానికి విశేష సేవలను అందిస్తున్నా హోం గార్డుల మహోన్నత సేవలకు గుర్తింపు తెలుపుతూ, నేడు సిద్దిపేట సిటీ సాయుధ పోలీసు కార్యాలయంలో 63వ హోం గార్డుల రైజింగ్ డే ను ఘనంగా నిర్వహించడమైనది.నినిమొదటగా ఉదయం పరేడ్‌తో కార్యక్రమశీ ప్రారంభమయ్యాయి. ముందుగా హోం గార్డులు పోలీసు కమిషనర్ విజయ్ కుమార్ కి వందనం సమర్పించారు. నిని నేరాల నివారణ, లా అండ్ ఆర్డర్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు స్పందన, అత్యవసర సేవల్లో అసాధారణ కర్తవ్య నిబద్ధతతో పని చేసే ప్రతి ఒక్క హోమ్ గార్డు అధికారి సంపూర్ణ శక్తితో విధులు నిర్వహించాలని కోరడమైనది. ట్రాఫిక్ , లా అండ్ ఆర్డర్, క్రైమ్ డిటెక్షన్, కమ్యూనిటీ పోలీసు విభాగంలో మెరుగైన ప్రతిభ కనబరిచిన కి ప్రశంసా పత్రాలు అందజేయడం అయినది. నినిఅనంతరం హోంగార్డ్ అధికారుల నుండి యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు , కమిషనరేట్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు అందులో భాగంగా మమత హాస్పిటల్ సిబ్బంది , కేర్ హాస్పిటల్స్ సిబ్బంది, హెల్త్ ఇన్సూరెన్స్ కోసమని ఆక్సిస్ బ్యాంక్ వాళ్లు పాల్గొన్నారు.నిని ఈ హోం గార్డుల రైజింగ్ డే వేడుకలకు అడిషనల్ డిసిపి (అడ్మిన్ ) కుశాల్కర్ , అడిషనల్ డీసీపీ ( ఏ ఆర్ ) సుభాష్ చంద్రబోస్ , ఆర్ ఐ లు కార్తీక్ ,ధరణి కుమార్ ,విష్ణు ప్రసాద్, భరత్ భూషణ్, ఎస్ఐ లు పుష్ప , నిరంజన్, మరియు ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ ప్రజలకు అండగా నిలుస్తున్న గండ్రపల్లె సేవ ఫౌండేషన్..



**-జమ్మికుంట, డిసెంబర్ 06( మన వార్త ప్రతినిధి):** సేవే తన లక్ష్యంగా మానవత్వాన్ని చాటుకొనుటలో ముందు వరుసలో నిలబడే మానవత వాది గండ్రపల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్ జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో ఎప్పుడు ఏ ఇంటిలో ఆపద వచ్చిన నేనున్నానని భరోసానిస్తూ తన వంతుగా ఆర్థికంగా మానసికంగా తోడుండే సేవ దృక్పదమున్న గాద ప్రభాకర్ పటేల్ గ్రామంలో ఆషాడ సంపత్ ఇటీవల మరణించిన విషయం తెలవగానే తన వంతు సహాయంగా 25 కిలో బియ్యం పుల్లయ్య లింగరావు రూ ,2000 లను మృతుని తల్లికి అందజేశారు.గ్రామ ప్రజలకు ఆపదలో అండగా నిలుస్తూన్న సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# నంగనూరు, ఘన్‌పూర్, గట్లమల్యాళ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి)**శాంతి భద్రతలను పెంపొందించడంలో భాగంగా, రాబోయే ఎన్నికల దృష్ట్యా ప్రజలకు భరోసా కల్పించేందుకు, రాజగోపాల్ పెట్ పోలీస్ , ఈ రోజు నంగనూరు, ఘన్‌పూర్, గట్లమల్యాళ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించాయి.నినిజిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము, ప్రజలు భయపడకుండా తమ రోజువారీ కార్యకలాపాలను కొనసాగించాలని, ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలి. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ పెట్ ఎస్సై వివేక్ , ఆర్ఎస్ ఐ పుష్ప , సిబ్బంది పాల్గొన్నారు.

# గందరగోళం మధ్య అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

**నార్సింగి డిసెంబర్ 06 ( మన వార్త ప్రతినిధి)**గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల నేపథ్యంలో శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ కోసం స్క్రూటినీ అనంతరం మండలం లోని 9 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ బరిలో 46 అభ్యర్థులు ఉండగా, నామినేషన్ ఉపసంహరణకు చివరి రోజు అయిన శనివారం రోజు నలుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉప సంహరించు కోగా చివరగా 42 మంది అభ్యర్థులు సర్పంచ్ బరిలో మిగిలారు. మండల వ్యాప్తంగా ఉన్న 80 స్థానాలకు స్క్రూటినీ అనంతరం 213 అభ్యర్థులు ఉండగా, 8 అభ్యర్థులు తమ నామినేషన్ లు ఉప సంహరించుకోగా 205 అభ్యర్థులు పోటీలో మిగిలారు. వార్డు సభ్యుల లో పెద్ద తండా 6, వల్లూరు నుంచి 4, జప్తి శివునూరు నుంచి 1, భీం రావు పల్లి 1, శంఖాపూర్ తాండా 2 వార్డు సభ్యుల స్థానాల కోసం ఒక్కరే నామినేషన్లు వేయగా మొత్తం 14 మంది ఏకగ్రీవంగా గా ఎన్నిక అయ్యారని ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి తెలిపారు. నిశనివారం మధ్యాహ్నం 3 గం నుంచి ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు ప్రకటించాల్సి ఉండగా సాయంత్రం 6 గం దాటినా ప్రకటించక పోవడం తో అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తూ వేచి చూశారు. ఇంతలో కార్యాలయ సిబ్బంది వచ్చి గుర్తుల పై అధికారుల నుంచి మంజూరి రాలేదని, శనివారం రాత్రి ఆలస్యంగా నైనా లేదా ఆదివారం ఉదయం 7 గం లకు కేటాయిస్తారని వెల్లడించారు. దీంతో అభ్యర్థులలో గందరగోళం, అసహనం నెలకొంది. పెద్ద పెద్ద మండలాలలో గుర్తులు ఇదివరకే ప్రకటించినా 9 గ్రామ పంచాయతీ లే ఉన్న చిన్న మండలంలో ప్రకటించడానికి ఆలస్యం ఎందుకు అని ప్రశ్నించారు. ఎట్టకేలకు 6:30 గం లకు గుర్తులను కేటాయిస్తూ ప్రతులను గోడల పై అతికించారు.



## డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు




**మందమర్రి, డిసెంబర్ 06 (మన వార్త ప్రతినిధి):**పట్టణంలో ఆర్ఎంపి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని మనో వికాస్ పాఠశాలలో ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్, బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ వైద్యుల సంఘ నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితులకు అణగారిన వర్గాల కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యులు గాజుల శంకరయ్య, ఆయిల్ల లక్ష్మణ్, తిప్పని శ్రీనివాస్, ఎండి మతిన్ ఖాన్, విజయ్ శర్మ లు పాల్గొన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా కార్మికుల చేరికలతో యూనియన్ బలోపేతంని

**-సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి...**

**మందమర్రి, డిసెంబర్ 06 (మన వార్త ప్రతినిధి):**సింగరేణి వ్యాప్తంగా కార్మికుల చేరికలతో యూనియన్ బలోపేతం అవుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. ఏరియాలోని కాసిపేట గనిపై శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కార్మికులు స్వచ్ఛందంగా యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి గెలిచిన సంఘాలు కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడంతో కార్మిక వర్గంలో సంఘాలపై తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు. సింగరేణి కార్మికులకు సొంతింటి కళ సాకారం చేయాలని, పెర్క్స్ పై ఆదాయం పన్నును కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి యజమాన్యమే భరించాలని, మారుపేర్ల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, తదితర న్యాయమైన డిమాండ్ల సాధనకు సిఐటియు నిరంతరంగా ఉద్యమిస్తుందన్నారు. సిఐటియు చేపట్టిన కార్యక్రమాలు, ఆందోళనలతో కార్మికులు యూనియన్ పట్ల ఆకర్షితులై సింగరేణి వ్యాప్తంగా అనేకమంది కార్మికులు స్వచ్ఛందంగా యూనియన్ లో చేరి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్నారన్నారు. పోరాటాలతోనే కార్మికుల హక్కులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని జాతీయ కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, ఐక్య పోరాటాలతోనే కార్మికుల హక్కులు సాధ్యం అవుతాయని, గెలిచిన ప్రాథమిక సంఘాలతో పాటు అన్ని కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, నాయకులు నిదెబ్బటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## శాంతి,ప్రజా భద్రతలలో హోం గార్డు అధికారుల పాత్ర కీలకం

**-జిల్లా ఎస్పీ మహేష్ బిగితే...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 06** హోంగార్డుల పనితీరు ప్రశంసనీయమని,విధి నిర్వహణలో హోంగార్డుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో శనివారం 63వ హోంగార్డు రైసింగ్ డే వేడుకల సందర్బంగా హోంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించారు. ఈపరేడ్ కి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల పనితీరు ప్రశంసనీయమని, హోంగార్డులు పోలీస్ శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.హోమ్ గార్డ్స్ అధికారులు , సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని తెలిపారు .రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని,హోమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు ప్రశంస పత్రాలు, మెమెంటోస్ అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, నాగేశ్వరరావు, రవి, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 6 మన వార్త:** మల్కాజ్గిరి లోని మౌలాలి డివిజన్ పిల్లి నర్సింగ్ రావు కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఐద్వా నాయకురాలు పి. మంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో దేవమ్మ, నరసమ్మ, అనితతో పాటు ఇతర మహిళలు పాల్గొన్నారు. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలో నడవాలని, సమాజ అభివృద్ధికి అందరూ తోడ్పడాలని నాయకులు పిలుపునిచ్చారు.స్థానికంగా నిర్వహించిన ఈ నివాళి కార్యక్రమం ప్రశంసనీయంగా సాగింది.



## ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి : విజయలక్ష్మి యాదగిరి

**-అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం...**

**-సర్పంచ్ అభ్యర్థి దాసరి విజయలక్ష్మి యాదగిరి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దాసరి విజయలక్ష్మి యాదగిరి పోటీలో ఉన్నారు. శనివారం నాడు మల్లారెడ్డిపల్లి, కాగజ్ గూడ గ్రామలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి దాసరి విజయలక్ష్మి యాదగిరి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇస్తే మల్లారెడ్డిపల్లి, కాగజ్ గూడ గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తానని, గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని అన్నారు. గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని, అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి రాజు, జాల మల్లారెడ్డి, తిమ్మాపురం నరసింహులు, శ్రీకాంత్, వెంకటేష్, రాజు, శ్రీహరి, స్వామి, నాగరాజు, నర్సింలు, కనకయ్య, కరుణాకర్, బిక్షపతి, గోపాల్, మహేష్, చిత్తారి, బాలేష్, విజయ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 06 (మన వార్త ప్రతినిధి):**రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఉన్నత పాఠశాల ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శనివారం అంబేద్కర్ సంఘం, మాల మహానాడు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు అమలయ్యాయని, ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దాసరి రామన్న, జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడం శ్రీనివాస్, అధికార ప్రతినిధి బండ రవి, ముఖ్య సలహా దారుడు గొర్రె ప్రసాద్, సీనియర్ నాయకులు కనకం రవీందర్, పల్లె నర్సింగ్, వీరస్వామి, మొయ్య రాంబాబు,నికోడిపెల్లి రాజం లు పాల్గొన్నారు.

## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: డిఎస్పీ రెహమాన్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 6( మనవార్త ప్రతినిధి )**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చుంచుపల్లి రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు కొత్తగూడెం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సుమారుగాఅధికారులు,సిబ్బంది కలిసి మొత్తం 100 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులంతా పాల్గొన్నారు.

## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి:డిఎస్పీ నాగేంద్రచారి...



**-ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసుల ఫ్లాగ్ మార్చ్...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా,డిసెంబర్ 06 (మన వార్త ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో,ప్రజల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఎన్నికల సందర్భంలో శాంతిభద్రతల కోసం చేపడుతున్న చర్యల్లో భాగంగా,జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు శనివారం రోజున సాయంత్రం ఇల్లంతకుంట మండలంలో,కందికట్కూరు గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ను నిర్వహించారు.పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్కు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు డిఎస్పీ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజల్లో నమ్మకం పెంపొందించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ ఫ్లాగ్ మార్చ్లో రూరల్ సి.ఐ మొగిలి,ఎస్సైలు సిరిసిల్ల అశోక్,ఉపేంద్ర చారి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇల్లంతకుంట మండలంలో 8 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్లు ఏకగ్రీవం....



**ఇల్లంతకుంట,డిసెంబర్ 06 ( మనవార్త ప్రతినిధి );**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండలంలోని చిక్కుడువానపల్లె గ్రామ సర్పంచ్గా చింతమడక కళ్యాణ్,గాలిపల్లి గ్రామ సర్పంచ్గా బద్దం శేఖర్ రెడ్డి,తిప్పాపూర్ గ్రామ సర్పంచ్గా బొల్లవేణి మంజుల రమేష్,కిష్టరావుపల్లే సర్పంచ్గా జక్కుల మల్లవ్వ తిరుపతి,కేశనపల్లి గ్రామ సర్పంచ్గా పోతరాజు చంటి,ముస్కానిపేట గ్రామ సర్పంచ్గా కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, జంగారెడ్డిపల్లే గ్రామ సర్పంచ్గా పండుగ సునిత తిరుపతి,పత్తికుంటపల్లి గ్రామ సర్పంచ్గా జుట్టు శేఖర్లు ఎన్నికయ్యారు.మొత్తం ఇల్లంతకుంట మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగా,8 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా,మిగితా గ్రామాల్లో ఎన్నికలు జరగనున్నాయి.

## 12వ వార్డు అభ్యర్థి బరిలో చెక్కల వరలక్ష్మి స్వామి



**-సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుబ్బాసి భవాని బాలకిషన్...**

**-ఆశీర్వదించి ఆదరించండి,సేవకుడిగా పని చేస్తాం...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 6, ( మన వార్తా ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామ 12వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెక్కల వరలక్ష్మి స్వామి,సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుబ్బాసి భవాని బాలకిషన్ తో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చెక్కల స్వామి మాట్లాడుతూ పాములపర్తి గ్రామ 12వ వార్డు ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించాలని నాకు కేటాయించిన గౌను గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుకుంటూ అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుబ్బాసి భవాని బాలకిషన్ కు గ్రామస్తులు అందరూ ఓటు వేసి అఖండ విజయం అందించాలని అభ్యర్థించారు.గ్రామ అభివృద్ధి మా ధ్యేయం అని, ప్రజా సమస్యలు తీర్చి ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,బేతి నరేందర్ రెడ్డి,పిట్ల మహేష్,చెక్కల చంద్రం,కుమ్మరి కర్ణాకర్,చిన్న బోయిన లక్ష్మణ్,చెక్కల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి ఆదర్శం..

**నినినిజమ్మికుంట, డిసెంబర్ 06( మన వార్త ప్రతినిధి):**భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డా. బీ ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా సీనియర్ వకీల్ మోలుగూరి సదయ్య



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని పలు సంఘాల నాయకులు,వివిధ పార్టీల నాయకులు,ప్రజలతో కలసి నిమోత్కులగూడెం కూడలిలోని నిఅంబేద్కర్ విగ్రహానికి పువ్వులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా కమిషనర్, మోలుగూరి సదయ్య పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడారు. నిఅంబేద్కర్ జీవితమంతా సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి, పీడిత వర్గాల అభ్యున్నతికి అంకితమైందని గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గం దేశానికి ఆదర్శమని, నేటి యువత ఆ విలువలను తమ ఆచరణతో ముందుకు సాగాలని కోరారు. కులమతాలకు,వర్ణాలకు అతీతంగా రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించే గొప్ప పత్రికగా నిలిచిందని, దాని రక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. నిలింగ బేధం లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటు హక్కు అనే ఆయుధాన్ని కలిపించారని చెప్పారు. బోధించు,సమీకరించి పోరాడు అనే సూక్తి ద్వారా ప్రజలను చైతన్యం చేశారని చెప్పారు. అంబేద్కర్ సామాజిక న్యాయ సాధన కోసం చేసిన పోరాటం, విద్యా రంగంలో చేసిన సేవలను స్మరించారు. సమానత్వం, సోదరత్వం, న్యాయం అనే అంబేద్కర్ విలువలతో సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన ఆశయాల సాధనలో ప్రజలు ముందున్నారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎరం సతీష్ రెడ్డి, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకల వీరేషలింగం, కాంగ్రెస్ డీసీసీ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, అంబేద్కర్ సంఘ నాయకులు పాత సత్యం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సూర్య,యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, నాయకులు ప్రభు దాస్, చెంద్రగిరి శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి జెపాన్, చందపాషా,నరిగే సుమన్, పాతకాల ప్రవీణ్, అశోక్, దొడ్డె నవీన్,ఉడుగుల మల్లయ్య,ఏభూషి రాజయ్య వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**–ఈశ్వర చారి చిత్ర పటానికి ఘన నివాళి**

**గజ్వేల్ డిసెంబర్ 06 మన వార్త ప్రతినిధి**సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ పార్టీయే



కారణమని, అతని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో సాయి ఈశ్వర చారికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించి, కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ 42 చేస్తా అని హామీలు ఇచ్చి అమలు చేయని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. బీసీల పట్ల అవలంబిస్తున్న దొంగ వైఖరిని బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీల తీరును ప్రజలు గమనించి స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం నేర్పాలని ప్రజలను కోరారు. సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కోటి రూపాయల నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. యువత బలిదానాలు చేసుకోవద్దని బరి గీసి మన రిజర్వేషన్లు మనం సాధించుకుందామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, కళ్యాణకర్ నర్సింగరావు,మర్కంటి కనకయ్య, జఖీయుద్దిన్,మామిడి శ్రీధర్, నవాజ్ మీరా, మల్లేశం గౌడ్, బొగ్గుల చందు, శ్రీరామ్ శ్రీధర్, కూరాకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు గురుతుల కేటాయింపు....



**చిన్న శంకరంపేట డిసెంబర్ 6 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని 31 గ్రామపంచాయతీలో గాను మూడు గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కావడంతో 28 గ్రామ పంచాయతీలకు పోటీ నెలకొంది, 28 గ్రామపంచాయతీలలో 88 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు, 264 వార్డులు ఉండగా వాటిలో 70 బార్లకు ఏకగ్రీవం కావడంతో 194 వార్డులకు పోటీ నెలకొంది వాటిలో 580 మంది పోటీలో ఉన్నారు, ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ స్థానిక పంచాయతీ ఎన్నికల్లో పోటీలో పాల్గొంటున్న అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాన్ని ఎప్పటికప్పుడు అందజేయాలని ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహిస్తే స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అనుమతులు తీసుకోవాలని తెలిపారు.

# సీనియర్ నాయకుడు మల్లయ్య పై పాట..



**జమ్మికుంట, డిసెంబర్ 06( మన వార్త ప్రతినిధి ):**జమ్మికుంట ప్రజానాయకుడు మునిసిపల్ పరిధిలోని మోత్కులగూడెంకు చెందిన సీనియర్ నాయకుడు మాజీ సర్పంచి పొనగంటి మల్లయ్య పైని నితీష్ పటేల్ పాటని గాయకుడు నిమ్మల వెంకటేష్ తో రచించిగా శనివారం పట్టణంలోని 23వ వార్డు గ్రంథాలయం చౌరస్తాలో నిమల్లన్న చేతుల మీదగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య మిత్రులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన మెదక్ ఆర్ డి ఓ రమాదేవి...



**జాంపేట డిసెంబర్ 6ని(మన వార్త ప్రతినిధి)**జాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ కేంద్రాలను మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నామినేషన్ ఉపసంహరణఏ విధంగా జరుగుతుందో అధికారులను అడిగి తెలుసుకొని ఆర్వోలకు పలు సూచనలు చేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఇంచార్జ్ ఎంపిఓ వెంకట నరసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కరీముల్లా, వినయ్,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కొత్త రవి గౌడ్





**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 6, మనవార్త.** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్. అదేవిధంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెంగిచెర్ల మాజీ వార్డ్ సభ్యులు కొత్త ప్రభాకర్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మణ్ గౌడ్, 1వ డివిజన్ ఇంచార్జి చెంగిచెర్ల మాజీ వార్డ్ సభ్యులు కుర్రి శివ శంకర్, నాయకులు మేకల యాదగిరి, కుర్రి మహేష్, గణేష్ నాయక్, తదితరులు కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న నారపల్లి నల్ల మల్లారెడ్డి కాలేజ్

**–అయ్యప్ప స్వామి నామా శరణాలు,జై శ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లిన నారపల్లి నల్ల మల్లారెడ్డి కాలేజీ...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 6, మనవార్త.**నారపల్లి నల్ల మల్లారెడ్డి కాలేజీలో చదువుతున్న విద్యార్థులు అయ్యప్ప




స్వామి మాల వేసుకున్నందుకు కాలేజీ యాజమాన్యం వ్యవహరించిన తీరుకు నిరసనగా మేడ్చల్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీని ముట్టడించడం జరిగింది. కాలేజీ ప్రాంగణం లో పెద్ద ఎత్తున మోహరించిన వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు యాజమాన్యాన్ని నేరుగా ప్రశ్నించడానికి కాలేజీ లోకి దూసుకెళ్లే ప్రయత్నం చేయగా అక్కడ ఉద్వేగపూరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పోలీసులు, బీజేవైఎం కార్యకర్తల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. కాలేజీ ప్రాంగణం ధ్వంసం, లోపలికి దూసుకెళ్లిన కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాలేజీ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా నల్ల మల్లారెడ్డి కాలేజీలో అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని, కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించిన సిబ్బందిపై యాజమాన్యం వేటు వేయాలని పిలుపునిచ్చారు. నిచివరిగా బీజేవైఎం, హిందూ సంఘాల ఒత్తిడికి తల్లొగిన యాజమాన్యం సంఘటనకు కారణమైన ప్రిన్సిపల్ రమేష్ ని పిలిపించి అయ్యప్ప స్వాముల ముందు బహిరంగ క్షమాపణ చెప్పించడం జరిగింది. ఇక ముందు కాలేజీలో హిందూ వ్యతిరేక కార్యక్రమాలకు పాలు పడకుండా చూసుకుంటామని అయ్యప్ప స్వామి మాల వేసుకున్న కాలేజీలోకి అనుమతిస్తామని కాలేజీ యాజమాన్యం తెలిపింది. నిఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కన్నెబోయిన రాము యాదవ్, హిందూ జేఏసీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గీతారం, జిల్లా జనరల్ సెక్రెటరీ గోన శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గోంగుల్ల బాలేష్, సెక్రటరీ జైపాల్ రెడ్డి,ఘట్కేసర్ మండల అధ్యక్షులు బసవరాజ్ గౌడ్, పీర్జాదిగూడ కార్పొరేషన్ ఈస్ట్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం,బీజేపీ, విహెచ్పి బజరంగ్దళ్ ఎబివిపి హిందుత్వ సంఘాలు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కులు, గౌరవం, స్వేచ్ఛ కోసం పోరాడటం యువమోర్చా ధర్మమని, భవిష్యత్‌లో విద్యార్థులపై అన్యాయాలు జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని, ఇలాంటి చర్యలకు కఠినంగా ప్రతిస్పందిస్తామని మేడ్చల్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి హెచ్చరించారు.

# వైశ్య విద్యార్థినికి సైకిల్ అందజేసిన జమ్మికుంట వాసవి క్లబ్...




**జమ్మికుంట, డిసెంబర్ 6(మనవార్త)**జమ్మికుంట పట్టణంలో శనివారం రోజున వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారముతో లేడీస్ సైకిల్ ను జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ ఆధ్వర్యంలో ఎనిమిదవ తరగతి చదివే మారుతి నగర్ కి చెందిన వైశ్య విద్యార్థిని కొంతం శరణ్య కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ సభ్యులంతా కలిసి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. అందరితో కలిసి సేవ చేసే అవకాశం నాకు దొరికినందుకు సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజులలో తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్,కోశాధికారి రేణికుంట రాజు,ఐపీసీ రాజాబాస్కర్,జిల్లా ఆఫీసర్స్ గంప సురేందర్,ఆకినపల్లి శ్రీనివాస్, రావికంటి నీలకంఠం, అయిత సుధాకర్,అయితు శ్రీనివాస్, రావికంటి వినయ్, సూధం సత్యం, అయితు ధర్మతేజ,ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ లక్షణాలు ఉన్న వారు జాగ్రత్త...




కొంతమంది తమకు తెలియకుండానే వారు వ్యాధితో పోరాడుతున్నారు. మానసిక వ్యాధులలో ఓసీడీ ఒకటి. ఈ వ్యాధి ఉన్న వ్యక్తి మానసికంగా చాలా ఇబ్బందులు పడుతుంటారు. చేసిన పనినే మళ్లీ చేయడం, కొంచెం నీట్ నెస్ లేకపోయినా అక్కడ ఉండటానికే భయపడటం, కడిగిన ప్లేట్స్, గ్లాసెస్ మళ్లీ కడగడం, ఎక్కువగా శుభ్రత గురించి ఆలోచించడం ఇవన్నీ ఓసీడీ లక్షణాలే. మెదడులోని సెరోటోనిన్ అనే న్యూరో ట్రాన్స్ మీటర్ అసమతుల్యత వలన ఈ ఓసీడీ సమస్య మొదలవుతుంది. దీనినే అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, ఓసీడీ అంటారు. ఈ వ్యాధి వలన యూత్ ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారంట. దీని వలన వారు తమ స్నేహితులతో, సన్నిహితులతో ఎక్కువ క్లోజ్‌గా మూవ్ కాలేకపోతున్నారని, చేసిన పనినే మళ్లీ చేయడం వలన విసుగు, ఒత్తిడికి లోను అవుతున్నట్లు సర్వేలో తేలింది. అంతే కాకుండా ఈ మధ్య ఓసీడీ ఆత్మహత్యలను కూడా ప్రేరేపిస్తుందని విన్నాం. అయితే ఈ వ్యాధి అనేది వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే అవకాశం ఉటుదంట. చాలా మంది ఇప్పటికే ఈ వ్యాధి బారిన పడి దాంతో పోరాటం చేస్తున్నా.. ఇది ఒక వ్యాధి అని గుర్తించలేకపోతున్నారు. ఓసీడీ బారిన పడిన వారు రోజువారీ కార్యకలాపాలు సవ్యంగా చేయలేరు. కడిగిన చోటే పదే పదే శుభ్రపరుస్తూ సమయాన్ని వేస్ట్ చేస్తారు అంటున్నారు నిపుణులు.

# కార్తి 'వా వాతియార్' ట్రైలర్ రిలీజ్



**తెలుగు ప్రేక్షకుల్లో భారీ హైప్నినిచెన్నై డిసెంబర్ 6** తమిళ పరిశ్రమలో ప్రతి చిత్రానికి కొత్తదనం తీసుకొస్తూ సాగుతున్న హీరో కార్తి, ఇప్పుడు మరోసారి తన వర్సటైలిటీని చూపించడానికి సిద్ధమయ్యాడు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో రూపొందిన తాజా యాక్షన్ ఎమోషనల్ డ్రామా 'వా వాతియార్' ట్రైలర్‌ను చిత్రబృందం ఘనంగా విడుదల చేసింది. భారీ కథా ప్రభావం, కార్తి పవర్‌ఫుల్ యాక్టింగ్, నేలచూపు నేపథ్యంలో నడిచే భావోద్వేగాలు ఇవి కలిసిన ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది.నిస్టూడియో గ్రీన్ బ్యానర్‌పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్న ఈ చిత్రంలో యువ నటి కృతి శెట్టి కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా ఈసారి మాస్, క్లాస్ మిశ్రమంగా ఉండబోతుందని తెలుస్తోంది. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ వంటి శక్తివంతమైన నటులు కీలక పాత్రల్లో నటించడం సినిమాపై మరింత అంచనాలు పెంచింది.నిట్రైలర్‌లో కార్తి కనిపించిన తీరు అభిమానులను కట్టిపడేసింది. ఖడక్‌పోలీస్ ఆఫీసర్‌గా అతని గెటప్, గంభీరమైన డైలాగులు, ఆగ్రహం, న్యాయం కోసం పోరాడే తీరు యాక్షన్ సన్నివేశాలు నిజాయితీగా, బలంగా తెరకెక్కినట్లు కనిపిస్తున్నాయి. కథలో హీరో వ్యక్తిగత జీవితం, అతడిని చుట్టుముట్టే సంఘటనలు, సామాజిక సమస్యల నీడలో సాగిన సంఘర్షణలు ట్రైలర్‌లోనే స్పష్టమవుతున్నాయి.నితమిళంలో 'వా వాతియార్' పేరిట రానున్న ఈ చిత్రం, తెలుగులో 'అన్నగారు వస్తారు' అనే టైటిల్‌తో విడుదల అవుతుంది. చిత్ర యూనిట్ ప్రకటించిన ప్రకారం తెలుగులో ట్రైలర్‌ను ఈరోజు సాయంత్రం 5 గంటలకు రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే తెలుగు నాట కార్తి క్రేజ్ విపరీతం. 'అన్నగారు వస్తారు' టైటిల్ కూడా ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని కలిగిస్తోంది.నిసినిమా డిసెంబర్ 12న అన్ని భాషల్లో విడుదల కానుంది. భారీ ఎమోషనల్ డ్రామా, యాక్షన్, ఫ్యామిలీ సెంటిమెంట్ మేళవింపుతో వచ్చిన ఈ సినిమా కార్తి కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు.

# అల్లు సినిమాస్ సంచలనం



**హైదరాబాద్ డిసెంబర్ 6** తెలుగు సినీ ప్రేమికులకు మరిచిపోలేని అనుభవం ఇవ్వడానికి అల్లు సినిమాస్ భారీ అడుగు వేసింది. భారతదేశ చలనచిత్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగాడ దేశంలోనే అతిపెద్ద డాల్బీ సినిమా తెరను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. సాంకేతికంగా అత్యంత శ్రేష్ఠమైన ఈ థియేటర్ ప్రారంభోత్సవం కోసం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఎదురు చూస్తున్న జేమ్స్ కేమరూన్ విజువల్ మర్వెల్ 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చిత్రాన్నే ప్రత్యేకంగా ఎన్నుకున్నారు.నిఅల్లు సినిమాస్ నుంచి రూపొందుతున్న ఈ మల్టీప్లెక్స్ తెర పరిమాణం ఒక్కసారి చూస్తేనే ఆశ్చర్యపరిచేలా ఉంది 75 అడుగుల వెడల్పు కలిగిన ఈ భారీ తెర దేశంలోనే కాదు, ఆసియా ప్రాంతంలో గణనీయమైన స్థాయిలో పెద్దదిగా గుర్తింపు పొందనుంది. డీసీఐ ప్రమాణాలు అనుసరించిన 1.85:1 ఫ్లాట్ ఫార్మాట్, అత్యుత్తమ డాల్బీ విజన్, స్పష్టత, లోతు, గాఢ రంగులతో అందించే డాల్బీ 3డి ప్రొజెక్షన్, అలాగే ప్రేక్షకులను చుట్టుముట్టే డాల్బీ ఆట్మాస్ ధ్వని వ్యవస్థ□ఈ అన్ని సాంకేతికతలు కలిసినప్పుడు థియేటర్‌లో కూర్చునే వారికి అసలు కథలోనికే నడిచినట్టే అనిపించనుంది.నిఈ స్క్రీన్ ప్రత్యేకతల్లో పిచ్–బ్లాక్ స్టేడియం సీటింగ్ కూడా ఒకటి. తెర మీద కనిపించే ప్రతీ ఫ్రేం మరింత స్పష్టంగా, ప్రతీ కాంతి మరింత జీవంతో, ప్రతి రంగు మరింత లోతుగా కనిపించేలా ఈ సీటింగ్ అమరిక రూపొందించబడింది. ప్రేక్షకులు ఎక్కడ కూర్చున్నా తెర పూర్తిగా కనిపించేలా ఆర్కిటెక్చర్ నిర్మాణం చేశారు.నితెలుగు రాష్ట్రాల్లో ప్రపంచస్థాయి థియేటర్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో అల్లు సినిమాస్ ఈ నిర్ణయం సినీ ప్రేక్షకులకు మరింత ఆనందాన్నిచ్చేలా ఉంది. ప్రపంచంలో అత్యధికంగా వీక్షించబడిన విజువల్ ఫిక్షన్ ఫ్రాంచైజ్ 'అవతార్' మూడో భాగం ఈ తెరపై మొదటిసారిగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండటంతో ఇప్పటికే అభిమానుల్లో ఉత్సాహం హద్దులు మీరిస్తోంది.నిఅల్లు కుటుంబం సినీ రంగంలో తీసుకొస్తున్న మార్పులకు మరో ముద్ర వేస్తూ, హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయి చలనచిత్ర అనుభవాల కేంద్రంగా నిలవనున్నదనే భావన పరిశ్రమలో వ్యక్తమవుతోంది. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవ తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు సమాచారం.నిప్రేక్షకుల్లో మాత్రం ఒక్క మాట ని"అవతార్ 3 చూడాలంటే ఇదే ఉత్తమ వేదిక!"

# భారత్ ఘన విజయం
# సిరీస్ కైవసం



**విశాఖపట్నం డిసెంబర్ 6** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు శుక్రవారం విశాఖపట్నం వేదికైంది. రెండు జట్లు తలా విజయాన్ని సాధించడంతో సిరీస్ నిర్ణయాత్మ స్థితికి చేరింది. ఇలాంటి కీలక సందర్భంలో టీమిండియా అన్ని విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మ్యాచ్ మొత్తం మీద భారత ఆటగాళ్లు చూపిన ధాటికి సఫారీ జట్టు పూర్తిగా గందరగోళానికి గురైంది.నిదక్షిణాఫ్రికా తొలుత బ్యాటింగ్ ఎంచుకుని బాగా ఆరంభించినా, భారత బౌలర్లు మధ్య ఓవర్లలో వేగం పెంచి వరుస వికెట్లు తీసి పర్యాటక జట్టు పరుగుల ప్రవాహాన్ని ఆపేశారు. అయినప్పటికీ ఓపెనర్ క్వింటన్ డికాక్ అద్భుత శతకం సాధించడంతో వారి స్కోరు 270 పరుగుల వరకూ చేరింది. డికాక్ ఒక్కరే భారత బౌలర్ల ధాటికి నిలబడగలిగాడు. కెప్టెన్ బవుమా, యాన్సెన్ వంటి కొందరు ఆటగాళ్లు కొంత ప్రతిఘటన చూపించినా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ ల వేగం, మలుపులతో చివరికి ఆ జట్టు ఒత్తిడికి లోనైంది.ని270 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు భారత బ్యాటర్లు యుద్ధ ప్రాయం ప్రదర్శన కనబరిచారు. ఓపెనర్లు క్రీజులోకి రాగానే దక్షిణాఫ్రికా బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించారు. ప్రతి బంతిని అంచనా వేసి, మైదానంలో గాపులను కనుగొంటూ ధైర్యంగా ఆడారు. ఓపెనర్ల మధ్య భాగస్వామ్యం పెరుగుతున్న కొద్దీ సఫారీ బౌలర్లు ఆత్మవిశ్వాసం కోల్పోయారు. ఒకరు అర్ధశతకం దాటాక మరింత ఆత్మవిశ్వాసంతో బౌండరీలు, ఓవర్లలో పరుగులు సాధించగా, మరో ఓపెనర్ శతకం దిశగా పరుగులు పెంచాడు.నిఒక దశలో దక్షిణాఫ్రికాకు ఎదురుదాడి చేసే అవకాశం ఉన్నా, భారత బ్యాటర్లు ఇచ్చిన అవకాశాలు లేకపోవడం వాళ్లను మరింత నిరుత్సాహానికి గురిచేసింది. శతకం చేసిన భారత స్టార్ బ్యాటర్ చివరి వరకు నిలిచి మరో గొప్ప ఇన్నింగ్స్ ఆడాడు. స్టేడియం అంతా ఆయన పేరు నినాదాలతో మార్మోగింది. రోహిత్, శుభ్మన్, విరాట్ మాదిరిగా నిలకడగా ఆడితే భారత్ ఏ లక్ష్యాన్నైనా ఛేదించగలదని మరోసారి రుజువైంది.నిచివరి దశలో మిడిల్ ఆర్డర్‌లోకి వచ్చిన మరో బ్యాటర్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడి అవసరమైన పరుగులను సునాయాసంగా పూర్తి చేశాడు. సిరీస్ ఫైనల్ మ్యాచ్ కావడంతో ప్రేక్షకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భారత బ్యాటర్లు కొట్టిన ప్రతి బౌండరీకి స్టేడియం ఉత్సాహంతో ఉరకలు వేసింది. చివరకు భారత్ లక్ష్యాన్ని కొద్ది ఓవర్లు మిగిలుండగానే ఛేదించడంతో స్టేడియం ఉల్లాసంతో నిండిపోయింది.నిఈ విజయంతో భారత్ సిరీస్‌ను 2–1 తేడాతో కైవసం చేసుకుంది. యువ బౌలర్లు చూపిన శ్రమ, అనుభవజ్ఞులైన బ్యాటర్లు అందించిన స్థిరత్వం మొత్తం జట్టు ప్రదర్శనను ఉన్నత స్థాయికి చేర్చాయని కోచ్ బృందం పేర్కొంది. రాబోయే పెద్ద సిరీస్‌లకు ఈ విజయం మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విశాఖ వేదికగా మరోసారి భారత జట్టు తన ఆధిపత్యాన్ని చాటుకుంది

# స్టార్క్ బొలాండ్ దాడితో ఇంగ్లండ్ కుదేలైన యాషెస్
# పింక్‌బాల్ పోరులో ఆసీస్ ఆధిపత్యం



బ్రిస్బేన్, 6 డిసెంబర్ 2025

ధినియాషెస్ పోరులో ఆస్ట్రేలియా అడుగడుగునా దూకుడు ప్రదర్శిస్తోంది. పెర్త్‌లో రెండో రోజుకే ఇంగ్లండ్‌ను మట్టికరిపించి సిరీస్‌లో ముందంజ వేసిన ఆతిథ్య జట్టు, గబ్బాలో జరుగుతున్న పింక్‌బాల్ పరీక్షా పోరులోనూ అదే వేగాన్ని కొనసాగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ పరుగుల కొరడాతో ఒత్తిడి పెంచిన కంగారూలు, రెండో ఇన్నింగ్స్‌లో తమ పేసర్ల ప్రతాపంతో ఇంగ్లండ్‌ను మళ్లీ చీకటి దిశలోకి నెట్టారు.నిమిచెల్ స్టార్క్, స్కాట్ బొలాండ్ వంటి వేగగాళ్లు క్రమం తప్పకుండా లెక్కలు తీర్చడంతో బెన్ స్టోక్స్ నేతృత్వంలోని ఇంగ్లండ్ జట్టు మరోసారి కష్టాల్లోకి జారుకుంది. పైపడి వచ్చిన వికెట్లతో ప్రధాన బ్యాటర్లు ఒక్కొక్కరుగా పెవిలియన్ చేరగా, ఇంగ్లండ్ మూడోరోజు ఆట ముగిసే సమయానికి ఆరో వికెట్‌ను కోల్పోయి ఇంకా పెద్ద వ్యత్యాసంతో వెనుకబడి నిలిచింది.నిగబ్బా మైదానంలో ఆస్ట్రేలియా మొదట నుంచే దూకుడును ప్రదర్శించింది. ఇంగ్లండ్ బౌలర్ల ఒత్తిడిని చాకచక్యంగా ఎదుర్కొన్న ఆతిథ్య ఓపెనర్లు పటిష్టమైన ఆరంభం ఇచ్చారు. వెథర్లాండ్, లబూసేన్ శతకాల దిశగా సాగినా అర్ధశతకాల వద్దే ఆగిపోయారు. కానీ వారి ప్రారంభం మిగతా బ్యాటర్లకు ధైర్యం ఇచ్చింది. స్మిత్, క్యారీ, తరువాత దిగిన స్టార్క్ వరుసగా అర్ధశతకాలతో పరుగుల వరద పారుస్తూ ఇంగ్లండ్ బౌలర్లను విసిగించారు. ఈ ఇన్నింగ్స్ నాటికి ఆసీస్ మొత్తం 511 పరుగులు చేసి ఆతిథ్య జట్టుకు భారీ పర్వతమేలా నిలిచింది.నిఇంత పెద్ద లక్ష్యానికి సమాధానం చెప్పాల్సిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ మొదలైన కొద్ది సేపటికే తడబడింది. తొలి వికెట్ కోసం 48 పరుగులు జోడించిన జాక్ క్రాలే, బెన్ డకెట్ మంచి ఆరంభం ఇచ్చినాడ అక్కడ నుంచే బొలాండ్ పట్టుబిగించాడు. క్రాలేను మోసగించి దొరక్కుండా చేసిన బొలాండ్ తర్వాత, నేసర్ పరుగుల వేగాన్ని ఆపేందుకు వచ్చిన పోప్‌ను తిరిగి పంపాడు.నిఈ ఒత్తిడిని తట్టుకునే ప్రయత్నంలో వచ్చిన రూట్ కూడా పెద్దగా నిలవలేక స్టార్క్ బారినపడ్డాడు. తర్వాత హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్ వరుసగా పెవిలియన్ చేరడంతో ఇంగ్లండ్ పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. ఒక్కోసారి పెరిగిన ఆశలు తిరిగి కుంగిపోవడంతో ఇంగ్లండ్ డగౌట్‌లో ఆందోళన పెరిగింది.నిమధ్యాన్నానికి వేగవంతమైన వికెట్లతో కుదేలైన ఇంగ్లండ్‌ను ఆదుకునేందుకు కెప్టెన్ స్టోక్స్ ముందుకు వచ్చాడు. అతనికి తోడుగా జాక్స్ నిలిచే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ ఇద్దరూ పటిష్టంగా నిలిస్తే కొంత గౌరవప్రదమైన లక్ష్యాన్ని అందుకునే అవకాశం ఉన్నాడ వారి పైచేయిపై నాలుగోరోజు తొలి సెషన్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.నిరోజు ముగిసే నాటికి ఇంగ్లండ్ ఆరుగురు బ్యాటర్లను కోల్పోయి 136 పరుగులతో నిలిచి, ఇంకా 43 పరుగులు వెనుకబడి ఉంది. ఉదయం మొదటి గంటే నిర్ణయాత్మకంగా మారే అవకాశం ఉంది. పేసర్ల ఉత్సాహం చూస్తుంటే ఆస్ట్రేలియా రెండో విజయం దూరంలో ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కరోనా కాలం తర్వాత మొదటిసారి అభిమానులతో నిండిన గబ్బాలో, ఆసీస్ మరోసారి ఆధిపత్యాన్ని చాటుకుంటుందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com